సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం,4 ఫిబ్రవరి 2025


## ఎమ్మెల్సీ అభ్యర్థి బత్తుల రాజశేఖర్‌ను బలపరిచిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎన్ డి ఏ కూటమి బలపరిచిన అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ ను అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ అబ్జర్వర్ కోట్ని బాలాజీ కొవ్వూరు విచ్చేసిన సందర్భంగా పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అబ్జర్వర్ కోట్ని బాలాజీ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉభయ గోదావరి జిల్లాల నుండి పేరా భక్తుల రాజశేఖర్ ను కూటమి అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందని అన్నారు. రాజశేఖర్ ను గెలిపించుకోవడంలో ప్రతి ఎన్డీఏ కూటమి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. ఓటర్ల వివరాలను గుర్తించి ప్రతి ఓటర్ను నేరుగా కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు పేరా భక్తుల రాజశేఖర్ కు వేయించేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సూరపనేని చిన్ని, తెలుగుదేశం సీనియర్ నాయకులు సూర్యదేవర రంజిత్ కుమార్, మద్దిపట్ల సురేష్, పెనుమాక జయరాజు, వేమగిరి వెంకట్రావు తదితర తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లు పటిష్టంగా అమలు చేయాలి

**- ఎమ్మెల్యే చినరాజప్ప**

**సామర్లకోట,మేజర్న్యూస్ :** మహా శివరాత్రి ఏర్పాట్లు పటిష్టంగా అమలు చేయాలని పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప ఆదేశించారు. సోమవారం వసంత పంచమి మహా పర్వదినం పురస్కరించుకుని భీమేశ్వర ఆలయంలో నిర్వహించిన శ్రీ లక్ష్మీ గణపతి హోమం,సరస్వతి పూజల్లో చినరాజప్ప పాల్గొన్నారు. అనంతరం శ్రీ భీమేశ్వర అన్నదాన ట్రస్ట్ ఆవరణలో ఎమ్మెల్యే చినరాజప్ప మీడియాతో మాట్లాడుతూ సామర్లకోట భీమేశ్వర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని కంకణం కట్టుకుని పనిచేయడం జరుగుతుందని,టూరిజం సంబంధించి పనులు కూడా పూర్తి చేయడం జరుగుతుందని, మహాశివరాత్రి సంబంధించి ఏర్పాట్లు కూడా పటిష్టంగా చేయనున్నట్లు తెలిపారు.గత జగన్ ప్రభుత్వంలో ఎన్నో అవకతవకలు జరిగాయని,స్థానిక వ్యవస్థలను సర్వనాసం చేశారని,ఐదు సంవత్సరాలు పాటు అభివృద్ధి లేకుండా చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు.పోలవరం ప్రాజెక్టు,స్టీల్ ప్లాంట్, రాజధాని నిర్మాణం,రైల్వే జోన్ వంటి పెద్ద ప్రాజెక్టులను కేంద్రం నుంచి ఒప్పించి తేవడం జరిగిందని పేర్కొన్నారు.లా అండ్ ఆర్డర్ విషయంలో చంద్రబాబు ప్రభుత్వం లో సీరియస్ గానే ఉండడం జరుగుతుందని, గతంలో తాను హోం మంత్రిగా చేసిన సమయంలో ఒకటి రెండు సంఘటన జరగడం జరిగిందని చంద్రబాబునాయుడు లా అండ్ ఆర్డర్ విషయంలో సీరియస్ గా ఉండాలని ఎక్కడ రాజీ పడకూడదని చంద్రబాబు ఆదేశాలు ఇవ్వడం

జరిగిందని,దాని ప్రకారం ప్రస్తుతం హోంమంత్రి, పోలీస్ యంత్రాంగం పని చేయడం జరుగుతుందని అన్నారు.ఆదివారం కిర్లంపూడి లోని ముద్రగడ పద్మనాభం ఇంటిపై ఒక దుండగుడు ట్రాక్టర్ తో దౌర్జన్యం చేయడం పట్ల అందరం ఖండించడం జరిగిందని,తాము ఎవరమూ కూడా అలాంటి కార్యక్రమాలు చేయమని చెప్పమన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తి పట్టుకోవడం జరిగిందని, అతనిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వైసిపి నాయకులు అంబటి రాంబాబు,మరి కొంత మంది గత ప్రభుత్వంలో ఏదో జరిగినట్లు చూపించి,ఏమి లేకుండా చేసి ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు.తమ ప్రభుత్వం కంటే లా అండ్ ఆర్డర్ ను గత ప్రభుత్వం ఏమి చేయలేదన్నారు.గత ప్రభుత్వంలో మా కార్యకర్తలను చంపించడం సైతం జరిగిందన్నారు.చట్టాన్ని మేము చేతుల్లో తీసుకోమని తమ ప్రభుత్వం లా అండ్ ఆర్డర్ కు కట్టుబడి పని చేస్తుందని,అంబటి రాంబాబు చౌకుబారు మాటలు చెప్పొద్దన్నారు.తమ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తుందన్నారు.సూపర్ సిక్స్ పథకాల్లో ఏమైత మిగిలిపోయావో అవన్నీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని,పథకాల అమలు కావు అని ప్రచారాలు చేస్తున్నారని అవి అన్నీ వాస్తవాలు కాదన్నారు. కచ్చితంగా పథకాలన్నీ అమలు చేస్తామన్నారు. అభివృద్ధి పనులన్నీ మొదలుపెట్టడం జరిగిందని, ఎక్కడా రాజీ పడకుండా పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి పనులు చేయించడం జరుగుతుందన్నారు.వైసిపి ప్రభుత్వం గత ఐదేళ్లలో ప్రజలను ఇబ్బంది పెట్టారని, భూములు లాక్కున్నారని,ఇవన్నీ చేసిన మీరు గొప్పగా మాట్లాడటం కరెక్ట్ కాదన్నారు.మన రాష్ట్రానికి కావలసిన వనరులు అన్ని సమకూర్చడానికి కేంద్రం సిద్ధంగా ఉందని, బడ్జెట్ కూడా చాలా బాగుందని ఎమ్మెల్యే చిన్న రాజప్ప పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూడ చైర్మన్ తుమ్మల రామస్వామి,బిజెపి నాయకులు విత్తనాల వెంకటరమణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్,కంటే జగదీష్ మోహన్,అడబాల కుమారస్వామి తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నూకాలమ్మ అమ్మవారి దేవస్థానంలో వేలంపాటలు

**- పాల్గొన్న అధికారులు**

**పెద్దాపురంరూరల్,మేజర్న్యూస్ :** పెద్దాపురం మండలం, కాండ్రకోట నూకాలమ్మ అమ్మవారి దేవస్థానంలో సోమవారం దేవదాయశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దేవస్థాన కార్యనిర్వాహణాధికారిణి ఆర్.సౌజన్య ఆధ్వర్యంలో ఒక సంవత్సర కాలపరిమితికి (మార్చ్ 2025 నుండి ఫిబ్రవరి 2026 వరకు) కొబ్బరిచెక్కలు ప్రొగు చేసుకునే హక్కుకు, చీరలు ప్రొగు చేసుకునే హక్కులకు, కేశఖండన తలనీలాలు ప్రొగు చేసుకునే హక్కులకు, తాళ్ళు, రక్షరేకులు అమ్ముకునే హక్కునకు బహిరంగ వేలం పాటలు దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ వడ్డి ఫణీంద్ర కుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు. వీటిలో కొబ్బరిచెక్కలకు రూ.5,32,224/-లు, చీరలకు రూ.18,62,424/-, కేశఖండనకు రూ.6,55,000/-, తాళ్ళు, రక్షరేకులు అమ్ముకునే హక్కునకు రూ.6,02,424/- కు వేలంపాటలు ఖరారైనట్లు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఆర్.సౌజన్య తెలిపారు. కోళ్ళు, మేకలు, ఎనుపోతులు సమర్పణ ప్రొగుచేసుకొను హక్కునకు వేలంపాటలు వాయిదా వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యలయ సూపరింటెండెంట్ ఎన్.కామరాజు, బి.మోహన్, సిబ్బంది రమణ, ఆసాదులు, పలువురు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జ్యోతి రాజు మృతి

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని తంటికొండ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ దబ్బా జ్యోతి రాజు(63) సోమవారం కాకినాడ తన నివాసంలోమృతి చెందారు. జ్యోతి రాజు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడు తున్నట్లు కుటుంబీకులు తెలిపారు. ఈయన ఫారెస్ట్ సెక్షన్ అధికారిగా సూది కొండ రేంజిలో పని చేస్తూ రిటైర్డ్ అయ్యారు. రాజవొమ్మంగి, రంపచోడవరం, అడ్డతీగల, మారేడుమిల్లి మండలాల్లో పని చేయడం జరిగింది.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న యువ నాయకులు

**ఆత్రేయపురం,మేజర్న్యూస్ :** మండలంలోని పలు కార్యక్రమాలలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బండారు సంజీవ్ ర్యాలీ గ్రామంలో ఏ వి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అల్లం వరప్రసాద్ ఆధ్వర్యంలో కేకే ట్రస్ట్ హాస్పిటల్ ఖసీం ఖాన్ బుద్ధుడు కంటి హాస్పిటల్ సజ్జ స్వాతి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం కంటి వైద్య మరియు రక్తదాన శిబిరంలో కట్టుంగ గ్రామంలో శివాలయం శంకుస్థాపనలో నార్కెడిమిల్లి గ్రామంలో యాళ్ల రాంబాబు కుమారుడు వివాహానికి హాజరయ్యారు ఆయన వెంట కూటమి ప్రభుత్వ నాయకులు పాల్గొన్నారు.

## ప్రత్యేక యాత్ర స్పెషల్ బస్సులు ఏర్పాటు

కొవ్వూరు, మేజర్ న్యూస్ : ప్రయాణికుల అభీష్టం మేరకు కోరిన ప్రాంతాలకు యాత్ర స్పెషల్ బస్సులను ప్రత్యేకంగా నడపడం జరుగుతుందని కొవ్వూరు ఆర్టిసి డిపో మేనేజర్ వై వి వి ఎన్ కుమార్ అన్నారు. సోమవారం కొవ్వూరు బస్టాండ్ నుండి పరిశుద్ధ పంచ క్షేత్ర దర్శిని బస్సు లను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎం కుమార్ మాట్లాడుతూ కొవ్వూరు ఆర్టీసీ డిపో నుండి యాత్ర స్పెషల్ బస్సులను ప్రయాణికులు విశేషంగా ఆదరిస్తున్నారని, శైవ క్షేత్రాలు, వైష్ణవ క్షేత్రాలు, విహారయాత్ర స్పెషల్ బస్సులతోపాటు క్రైస్తవ సోదరుల కోరిక మేరకు పరిశుద్ధ పంచ క్షేత్ర దర్శిని బస్సు లను నడపడం జరుగుతుందన్నారు. ముస్లిం సోదరులకు అజ్మీర్ యాత్ర స్పెషల్ బస్సులు కూడా అందించడం జరుగుతుందని ఆసక్తి గల ముస్లిం సోదరులు కొవ్వూరు ఆర్టీసీ డిపో కార్యాలయం లో సంప్రదించాలన్నారు. ఆరు రోజులపాటు జరిగే అజ్మీర్ యాత్ర లో అజ్మీర్ మరియు ఆగ్రా నుండి కొవ్వూరు చేరుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## శంకరమంచి విశ్వనాథ శర్మకు ఘనసన్మానం

ధవళేశ్వరం, మేజర్ న్యూస్ : అగస్తేశ్వర స్వామి వారి ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ శంకరమంచి విశ్వనాథ శర్మ అలంకరణ రత్న బిరుదా కితం పొందిన సందర్భం గా ఆదివారం సాయంత్రం 6.00 గంటలకుధవళేశ్వరం అగస్తేశ్వర స్వామి వారి గుడి ఆవరణ లో చిరు సన్మాన కార్యక్రమం జరిగింది.ఆలయ ఈ ఓ సురేష్ మాట్లాడుతూ దేవస్థాన పరిధిలో చాలా దేవాలయాలకు అలంకా రాలు చేసి పలువురి మన్ననలు పొందారని చెప్పారు.ఈ కార్యక్ర మంలో గ్రామప్రజలు ,బంధువులు,స్నేహితులు, గాయత్రీ బ్రాహ్మణ సంఘం సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, నేషనల్ కన్స్యూమర్ రైట్స్ సభ్యులు,పాల్గొని అభినందనలుతెలియజేసారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ మరియు దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.

## అన్నా క్యాంటీన్‌లో అన్నదానం చేసిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

**- ఈ వారం దాత మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గొంతిన శేషులు జ్ఞాపకార్థం వారి మనవడు సాయి కృష్ణ**

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు ఈ వారం జగ్గంపేట మండలం జే కొత్తూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గొంతిన శేషులు గారి జ్ఞాపకార్థం వారి మనవడు గొంతున సాయి కృష్ణ ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ ను కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్, ప్రారంభించి దాత సాయి కృష్ణ, శేషులు కుమార్తె నకిరెడ్డి మంగతో కలిసి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చాలని తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ స్ఫూర్తితో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జగ్గంపేటలో గత మూడు సంవత్సరాలుగా దాతల సహకారంతో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని ప్రభుత్వం జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, చల్లా రామ్మూర్తి, బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, భూపాలపట్నం ప్రసాద్, దాపర్తి సీతారామయ్య, బద్ది సురేష్, అడపా తాతాజీ, డేగల సత్తిబాబు, పోలినాటి ధర్మానందకుమారి, నకిరెడ్డి సూర్యవతి, కోడూరి రమేష్, ఎండి కాజా, గారపాటి మధు, గుడివాడ శివ, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకార సహకార సంఘాల వివాదం

## పరిష్కార దిశగా విచారణా చర్యలు

**- కలెక్టర్ మహేష్ కుమార్**

**అమలాపురం, మేజర్ న్యూస్ :** ధవలేశ్వరం కాటన్ బ్యారేజ్ దిగువ ,ఎగువ భాగాలలో రెండు కిలో మీటర్ల రొయ్య పిల్లల విత్తనం ( సీడ్ )సేకరణ లీజుకు సంబంధించి ధవలేశ్వరం, బొబ్బర్లంక మత్స్యకార సహకార సంఘాల మధ్య నెల కొన్న వివాదం పరిష్కార దిశగా ఇరు జిల్లాల మత్స్య శాఖ జలవనుల శాఖల అధి కారులు సమగ్రంగా విచారించి చట్టబద్ధంగా ఇరు సంఘాల ఆమోదంతో వివాదాన్ని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం మత్స్య కార సంఘాలతో ఇరు జిల్లాల అధికారులతో సమావేశం నిర్వ హించి సంఘాల పూర్వా పరాలను, వివాదాలు నెలకొనడానికి గల కారణాలను ఇరు సంఘాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఇరు సంఘాలు రొయ్య పిల్లలు సేకరణ ద్వారా పొందుతున్న ఆదాయం, ఎంత మంది జీవనోపాదులు పొందుతున్నది గణాంకాలను రూపొందించి తదనుగుణంగా ఇరు సంఘాలకు ఆమోద యోగ్యమైన చట్టబద్ధమైన పరిష్కార మార్గాన్ని సూచించాల న్నారు. వివాదాలు నెల కొనడానికి గల కారణాలు ఆధారంగా పరిష్కారానికి మార్గాలను అన్వేషిస్తూ ఆమోద యోగ్యమైన చర్యలు చేపట్టాలన్నారు రొయ్య పిల్లల విత్తన సేకరణ కొరకు అద్దెకు ప్రతిపాదించిన గేట్లు లీజులు సరిహద్దు వివాదానికి చర్యలు చేపడుతూ ఇరు సంఘాలకు ఆమోదయోగ్యంగా రొయ్య పిల్లల సేకరణకై ఒక సమగ్ర విధానాన్ని రూపకల్పన చేయాలన్నారు. గోదావరి బ్యారేజ్ వద్ద లభించే రొయ్య పిల్లలకు బహిరంగ మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని ఆరోగ్య పరంగా కూడా మంచి పోషకాలు గల ఆహారమన్నారు జె ప్రాన్ (రొయ్య పిల్లల) కలెక్షన్ ధవలే శ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద మాత్రమే జరుగుతుందని తెలిపారు. మ్యాపులు రూపకల్పన లో కూడా ఇరు జిల్లాలలో చాలా వ్యత్యాసాలు స్పష్టంగా కనపడుతు న్నాయని వీటిపై కూడా పునః పరిశీలన చేసి కచ్చితంగా రూపొం దించాలని ఆదేశించారు. సుదీర్ఘకాలంగా నెలకొన్న సంఘాల సమస్యలకు త్వరితగతిన సమగ్రమైన విధానాన్ని రూపొందించి ఇరు సంఘాలు జీవనోపాదులకు ఆమోదయోగ్య మైన చట్టబద్ధంగా చర్య లు గైకొనాలన్నారు.ఈ కార్యక్రమంలో గోదావరి హెడ్ వర్క్స్ కార్య నిర్వాహక ఇంజనీరు మరియు నదీ సంరక్షణ అధికారి ఆర్ కాశీ విశ్వేశ్వరరావు, తూర్పుగోదావరి జిల్లా మత్స్య శాఖ అధికారి వి కృష్ణారావు, కోనసీమ జిల్లా మత్స్యశాఖ అధికారి ఎన్ శ్రీనివాసరావు సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు కే ప్రభాకర్ మత్స్యకార సంఘాల ప్రతినిధులు ఇమ్మానుయేల్ పోలీస్ రావులపాలెం ధవలేశ్వరం పోలీస్ ఉన్నతాధికా రులు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "ఫీజు పోరు" ధర్నా విజయవంతం చేయాలని

## శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ పిలుపు

అమలాపురం, మేజర్న్యూస్ : ఈనెల 5వ తారీఖున వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో అమలాపురం కలెక్టరేట్ వద్ద తలపెట్టబోయే "ఫీజుపోరు" ధర్నాలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల & కళాశాల యాజమాన్యాలు మరియు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ పిలుపు నిచ్చారు. గత ప్రభుత్వంలో విద్యార్థుల కోసం అమ్మబడి, విద్యా దీవెన, విద్యా వసతి దీవెన వంటి పథకాల ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్య అందించడంతోపాటు హాస్టల్ వసతికి కావలసిన సొమ్మును కూడా ప్రభుత్వం చెల్లించేది.

ఇప్పుడు ఏర్పడిన ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో ప్రతి విద్యార్థికి 15000 రూపాయలు మరియు కళాశాల విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ ఇస్తామని మోసం చేసి ఈరోజుకు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా విద్యార్థులను, విద్యార్థులు తల్లిదండ్రులను, పాఠశాల యాజమాన్యాలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ సుమారుగా రూ.3900 కోట్లు బకాయిలు చెల్లించకుండా విద్యా వ్యవస్థలతోను, విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటున్న ఈ ప్రభుత్వంపై వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో చేపట్టబోయే "ఫీజు పోరు" ధర్నాకు ప్రజలు కలిసి రావాలని కోరారు.

## ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వేలో యెంట్రుకోన విలేజ్ బౌండరీస్ ఫిక్స్ చేసి రైతులకు భూసమస్యలు రాకుండా సర్వే చేయండి

**-గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి నాగ వెంకట శ్రీనివాసరావు**

**అల్లవరం, మేజర్ న్యూస్ :** యెంట్రుకోన గ్రామంనకు రీసర్వే వెరిఫికేషన్ చేయడానికి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ విచ్చేశారు. గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి నాగ వెంకట శ్రీనివాసరావు జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ తో మాట్లాడుతూ గ్రామంలో రీసర్వే చేసినప్పుడు ముందుగా విలేజ్ బౌండరీస్ ఫిక్స్ చేయమని రీ సర్వేలో విలేజ్ బౌండరీస్ ఫిక్స్ చేయకుండా సర్వే చేయడం వల్ల రైతులకు భూసమస్యలు వస్తున్నాయి అని రైతులకు నిర్దిష్టమైన సర్వే కంప్లీట్ చేయమని జిల్లా ఏడితో తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి నాగ వెంకట శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శి జ్యోతి ప్రియా మండల సర్వేరు రెవెన్యూ డిపార్ట్మెంట్ సర్వే టీంలు పంచాయతీ సిబ్బంది పెద్దిరాజు వేమలరావు పాల్గొన్నారు.

## గిరిజన ఖైదీలను కలిసిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు

**వదిత్య శంకర్ నాయక్**

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : సెంట్రల్ జైల్, మహిళా ప్రత్యేక జైల్‌లో శిక్షను అనుభవిస్తున్న గిరిజన ఖైదీలను కలిసి వారి సాధక బాధకాలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకొవడం జరిగిందని ఆంధ్రపదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వదిత్య శంకర్ నాయక్ పేర్కొన్నారు.

సోమవారం నగరంలోని రాజమండ్రి కేంద్ర కారాగారాన్ని ఉదయం , మహిళా ప్రత్యేక జైల్ ను సాయంత్రం సందర్శించి, గిరిజన ఖైదీలతో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెంట్రల్ జైలు, మహిళా ప్రత్యేక ఖైదీలు జైలు అధికారులు, సిబ్బంది తమ పట్ల వ్యవహరిస్తున్న తీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చెయ్యడం జరిగిందని తెలియ చేశారన్నారు. పర్యటన నేపథ్యాన్ని వివరిస్తూ ప్రభుత్వానికి వాస్తవ పరిస్థితులను నివేదిక రూపంలో ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు.

# కోడి పందాలపై పోలీసుల దాడులు

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, ఉలిమేశ్వరం గ్రామ శివారులో కోడి పందాలు ఆడుతున్నారన్న సమాచారంతో పెద్దాపురం ఎస్సై వి.మౌనిక తన సిబ్బందితో వెళ్ళి దాడులు నిర్వహించి, రెండు కోళ్ళు, రూ.510 నగదు స్వాధీనం చేసుకుని, ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, కేసు నమోదు చేసినట్లు ఎస్సై వి.మౌనిక తెలిపారు. ఈ దాడులలో ఎస్సై మౌనికతో పాటు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.
పిడిపి 1:దాడులు

# సామూహిక అక్షరా భ్యాస్యం వేడుకలు

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రావులపాలెంలోని శ్రీ సత్యసాయి సేవా మందిరంలో వసంత పంచమి నేపథ్యంలోసామూహిక అక్షరాభ్యాస్యం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. సంస్థ కన్వీనర్ మన్యం పర్వతవర్ధరావుఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టిటిడి వేదపండితులు పెడసనగంటి సీతారామమూర్తి శర్మ అవధానచిన్నారుల చేత వినాయక, సర్వసతి పూజలను చేయించి అక్షరాభ్యాస్య కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరప్రాంతాలకు చెందిన తల్లిదండ్రులు తమ చిన్నారునలు తీసుకుని వచ్చి ఈపూజల్లో పాల్గొన్నారు. పూజా సామాగ్రినిఉచితంగా సంస్థ అందించింది.

# ఆక్స్‌ఫర్డ్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**– చిన్నారులతో నిండిపోయిన స్కూల్ ప్రాంగణం**
**– భారీ స్థాయిలో అక్షరాభ్యాసంలో పాల్గొన్న చిన్నారులు**

**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** ప్రతి ఏటా మాఘ మాసంలో వచ్చే పంచమిని వసంత పంచమి, శ్రీ పంచమి అని పిలుస్తారు. వసంతి పంచమి ని పురస్కరించుకుని ఆరోజు అక్షరాభ్యాసం చేసే చిన్నారులను సరస్వతి దేవి పూజతో విద్యాభ్యాసానికి శ్రీకారం చుడుతున్నారన్నారు. స్కూల్ యాజమాన్యం నిర్వాహకులు రామిశెట్టి వీర్రాజు మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి ఆక్స్ ఫర్డ్ స్కూల్లో ఘనంగా వసంతి పంచమి వేడుకలను నిర్వహిస్తున్నారు. గత 15 సంవత్సరాల నుండి స్కూల్లో ఈ వసంతి పంచమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు స్కూల్ యాజమాన్యం తెలిపారు. తెలంగాణలో బాసరలో ఘనంగా నిర్వహించే వసంత పంచమి వేడుకలను గత 15

ఏళ్ల క్రిందట ఉత్తరకంచి ఆక్స్ఫర్డ్ స్కూల్లో ప్రారంభించడం చాలా సంతృప్తినిచ్చిందని స్కూల్ యాజమాన్యం నిర్వాహకులు తెలిపారు. వసంత పంచమి రోజున చిన్నారులకు మొదటగా లక్ష్మి గణపతి హోమం తో ప్రారంభమై తథానంతరం గణపతికి పూజలు నిర్వహించి సరస్వతి దేవికి చిన్నారులుచే పూజలు నిర్వహించి చిన్నారులచే అక్షరాభ్యాసాన్ని ప్రారంభించారు.

ఈ పూజా కార్యక్రమాన్ని మొగలి వినోద్,లక్ష్మి రాణి లచే లక్ష్మీ గణపతి హోమం తో ప్రారంభమై సరస్వతి దేవికి పూజలు నిర్వహించారు. వసంత పంచమి సందర్భంగా 200 మంది చిన్నారులు అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు. 5000 మంది విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు అన్న ప్రసాద వితరణ స్కూల్ యాజమాన్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో పెద్దాపురం విద్యార్థుల ప్రతిభ

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** విశాఖ జిల్లాలో ఇటీవల జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీలలో పెద్దాపురం విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్‌లో శిక్షణ పొంది సత్తా చాటారు. 14, 15 సంవత్సరాల కాటా విభాగాలలో సిల్వర్ మెడల్, కుమితిలో కాంస్య పతకాలను తెప్పల యోగేశ్వర్ గెలుచుకున్నారు. బాలికల 12 సం.ల విభాగంలో యాసలపు సూర్యకళ కాటా విభాగంలో బంగారు పతకం సాదించారు. బాలికల 13 సం.ల విభాగంలో కాటా కుంతిలో కాంస్య పతకాలు గెలుపొందారు. 11 సం.ల బాలుర విభాగంలో కరాటే కుంతి విభాగంలో పి.లోకేష్ కాంస్య పతకం సాధించుకున్నారు. పెద్దాపురం యాసలపు సూర్యారావు భవనంలో గురువు పూజిత సూర్యశ్రీ దగ్గర శిక్షణ పొందుతూ విశాఖపట్టణంలో జరిగిన పోటీలలో వీరు పాల్గొనడం జరిగింది. విశాఖపట్టణం నుండి కరాటే గురువు తేజ దగ్గర కూడా వీరు ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా చిల్డ్రన్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు బుద్దా శ్రీనివాస్, అధ్యక్ష కార్యదర్శులు కూనిరెడ్డి అరుణ, రొంగల అరుణ్‌లు అంతర్జాతీయ పోటీలలో గెలుపొందిన విజేతలకు అభినందనలు తెలిపారు.

## ఈ-పంట ఈకెవైసి నమోదు ప్రక్రియను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు

**అల్లవరం, మేజర్ న్యూస్ :** అల్లవరం మండలంలోని కోడూరుపాడు గ్రామంలో జరుగుతున్న ఈ-పంట ఈకెవైసి నమోదు ప్రక్రియను జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తాను పండించిన పంటను ఈ-పంట నందు నమోదు చేసుకొని ఈకెవైసి చేయించుకోవలన్నారు. ఈ-పంట నమోదు చేయించుకోవడం వలన రైతులకు పంట నష్ట పరిహారం, పంటల భీమా, వడ్డీలేని రుణాలు ,ధాన్యం కొనుగోలు మొదలగు పథకాలు అమలవుతాయి అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 160893 ఎకరాల్లో వరి నాట్లు పూర్తి అయ్యింది అని తెలియజేశారు. ఇప్పటివరకు జిల్లాల్లో 146157 ఎకరాల్లో వరి ఈ-పంట పూర్తి అయ్యింది అని అన్నారు. 57334 ఎకరాల్లో ఈ- పంట ఈకెవైసి పూర్తి అయ్యింది అని అన్నారు.ఈ- పంటనమోదు పక్రియను ఈ నెల నేల 10వ తారీఖు లోపు పుర్తిచేయ్యాలి అన్నరు. అల్లవరం మండలంలో ఇప్పటి వరకు 3619 ఎకరాల్లో వరి నాట్లు పూర్తిఅయినాయి అన్నారు. ఇప్పటి వరకు 3200 ఎకరాల్లో ఈ-పంట నమోదు పూర్తయిందని తెలియజేశారు. వరిలో కండం తొలుచు పురుగు నివారణకు మోనోక్రోటోపాస్ 2 మీ.లి లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ మండల వ్యసాయాధికారి సత్యనారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారి సుభ గణేష్ మండల వ్యవసాయ సహాయకులు బొంతు యుగ శ్రావణి, రైతులు పాటి సింహాద్రి, పిల్ల సత్యనారాయన మూర్తి, పిత సత్యనారాయన, ఇదరాపల్లి సత్యనారాయన రాజు, నగ వెంకట స్వామీ, మొదలగువారు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి జేకే సిటీ రూ.3000 ఆర్థిక సాయం

**చింతూరు, మేజర్ న్యూస్ :** కూలి నాలి పనులు చేసుకుంటూ మూటలు మోసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న కారం నగేష్ అనే రోజువారి కూలీ అనారోగ్య కారణంగా మృతి చెందడంతో ఆ కుటుంబం ఆర్థిక సంక్షోభంలో పడింది. గత ఆరు నెలల క్రితం తన సోదరుడు కూడా ఇదే విధంగా అనారోగ్యా కారణంగా మృతి చెందాడు. కడు బీదరిక పరిస్థితుల్లో ఉన్న ఆ కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె సిట్టి ట్రస్ట్ చైర్మన్ 3000 రూపాయలు ట్రస్ట్ సభ్యుల ద్వారా అందజేయడం జరిగింది. అదేవిధంగా తన సొంత జెసిబి తో సమాధిని తవ్వి అంత్యక్రియలకు సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుపులేటి సాల్మన్ రాజు, ట్రస్ట్ సభ్యులు ఎస్ కే రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మిరేకుల, కొత్తవీధి, కిమ్మలగెడ్డలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని కొత్తవీధి, కిమ్మలగెడ్డ,అమ్మిరేకుల గ్రామాలలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరంలో 71 మందికివైద్య పరీక్ష లు నిర్వహించి ఉచిత మందులు అందజేశారు.ఏ ఎన్ ఎం లు బాలమ్మ, మహేశ్వరీ, శ్రీనివాస్ పైలట్ కనకరాజు,హెచ్ వి రామాబాయ్, ఆశాలు, అంగన్వాడీలు వున్నారు.

## పింఛన్లు పంపిణీలో మారేడుమిల్లి మండలం ఫస్ట్

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీలో మారేడుమిల్లి మండలం ఏ ఎస్ ఆర్ జిల్లాలో 97.98 శాతం పంపిణీ చేసి ప్రథమ స్థానంలో నిలిచింది. గడిచిన నాలుగు నెలలు నుంచి మారేడుమిల్లి మండలం పింఛన్లు పంపిణీలో ఏ.ఎస్.ఆర్ జిల్లాలో ఫస్ట్ నిలిచిందని మారేడుమిల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ తెలియజేశారు. పింఛన్లు పంపిణీలో ఎటువంటి అవకతవకలు లేకుండా, సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఇస్తున్నారని, అలాగే పింఛను లబ్దిదారులతో సిబ్బంది ప్రవర్తన సక్రమంగా కుటుంబ సభ్యులు వలే ఉండడంతో అందరు ప్రశంసలు అందుకుంటున్నారు. ఎన్నికల కోడ్ అమలుపై సమీక్ష పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలు నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియామవాళి అమలులో ఉన్నందున ఎన్నికల కోడ్ అమలుపై మారేడుమిల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశాలు మేరకు మారేడుమిల్లి మండలంలో మోడల్ కోడ్ అఫ్ కాండక్ట్ గ్రామాలలో అమలు చేయడంపై ఆరా తీసారు. ఇప్పటికే ఎన్నికల కోడ్ అమలుపై ఆదేశాలు జారీ చేసిన ఎంపిడిఓ గ్రామ పంచాయతీలు, సచివాలయం పరిధిలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల నియామవాళిని అతిక్రమించిన సిబ్బందిపై చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రముఖులు విగ్రహాలకు గౌరవ ప్రదంగా ముసుగువేసి, సంభందిత పార్టీ వారికి సమాచారం ఇచ్చి ఫ్లెక్సీలు తొలగించాలన్నారు. రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుభంద సంఘాల వ్యక్తులు ఎన్నికల ప్రవర్తన నియామవాళిని గౌరవించి మండలంలో ఎలక్షన్ కోడ్ అమలుకు సహకరించాలని ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాధ్ కోరారు. ర్యాలీలకు, ఎన్నికల ప్రచారాలకు సంభందిత వ్యక్తులు, వాహనాలకు అనుమతులు పొందాలన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించి మద్యం, నగదు పంపిణీ చేయకూడదని, చట్టం పరిధిలో అందరు సమానులే అని ఎంపిడిఓ శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలనా అధికారి రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు. అనంతరం తాడేపల్లి పంచాయతీలో నీలవరం, మల్లవరం అవాసలలో ఉన్న పాఠశాలలు పరిశీలించి మోడల్ కోడ్ అమలు చేయాలని ఆదేశించారు.

# కియా నుంచి ఎస్ యూవీ సైరోస్ విడుదల

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రముఖ మాస్ ప్రీమియం ఆటోమేకర్ కియా ఇండియా, రూ. 8.99 లక్షల ఆకర్షణీయమైన ప్రారంభ ధరతో ఆల్ న్యూ కియా సిరోస్‌ను విడుదల చేసింది. దీంతో మధ్య మరియు కాంపాక్ట్ ఎస్ యూ వీ కేటగిరీల మధ్య కొత్త ఎస్ యూవీ సెగ్మెంట్‌ను కియా పరిచయం చేసిందని కియా ఇండియా చీఫ్ సేల్స్ ఆఫీసర్ జున్సు చో చెప్పారు. ప్రీమియం మోడల్స్ ఈ వీ 9 కార్నివాల్ డిజైన్ స్ఫూర్తితో, సైరోస్ అత్యాధునిక సాంకేతికత, ప్రీమియం సౌకర్యం మరియు భారతీయ వినియోగదారుల కోసం ఒక ప్రత్యేకమైన విలువ ప్రతిపాదనను రూపొందించడానికి ఒక బోల్డ్ డిజైన్‌ను మిళితం చేసిందన్నారు. స్మార్ట్ కనెక్టివిటీ కియా సైరోస్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ సిస్టమ్‌ను అందిస్తోందన్నారు. దీని ద్వారా డీలర్‌షిప్ సందర్శన అవసరం లేకుండానే 16 కంట్రోలర్‌ల ఆటోమేటిక్ అప్‌డేట్‌లు సాధ్యమవుతాయన్నారు. సాధారణంగా విలాసవంతమైన వాహనాల్లో మాత్రమే కనిపించే ఈ ఆవిష్కరణను కియా ఇప్పుడు మరింత సౌకర్యవంతంగా చేసిందని చెప్పుకోవచ్చునన్నారు. కియా కనెక్ట్ 2.0 సిస్టమ్ 80కు పైగా ఫీచర్ల విస్తృతమైన సూట్‌ను అందిస్తుందనీ, సజావు కనెక్టివిటీ ఇంటెలిజెంట్ వెహికల్ మేనేజ్‌మెంట్ ద్వారా డ్రైవింగ్ అనుభవాన్ని మెరుగుపరుస్తుందన్నారు. అదనంగా కియా ఇప్పుడు, కియా కనెక్ట్ డయాగ్నోసిస్ (కే సి డి)ని పరిచయం చేసిందని, వినియోగదారులను వారి వాహనం యొక్క స్థితిని రిమోట్‌గా అంచనా వేస్తుంది అలాగే కియా అడ్వాన్స్‌డ్ టోటల్ కేర్ (కే ఏ టి సి), ఇది టైర్ రీప్లేస్‌మెంట్ మరియు నిర్వహణ వంటి అవసరమైన సేవల గురించి ఆందోళన-రహిత యాజమాన్యాన్ని నిర్ధారిస్తుందన్నారు. విశాలమైన ఇంటీరియర్స్,కీలక సౌకర్యాల ఫీచర్లు తో గ్లేసియర్ వైట్ పెర్ల్, మెరిసే సిల్వర్, ప్యూటర్ ఆలివ్, ఇంటెన్స్ రెడ్, ఫ్రాస్ట్ బ్లూ, అరోరా బ్లాక్ పెర్ల్, ఇంపీరియల్ బ్లూ మరియు గ్రావిటీ గ్రేతో సహా ఎనిమిది రంగుల ఎంపికలతో సైరోస్ నాలుగు ట్రిమ్‌లలో అందుబాటులో ఉంటుందని చెప్పారు.

## సోలార్ విద్యుత్ యూనిట్స్ లక్ష్యం మేరకు కార్యాచరణ సిద్ధం చేయాలి

**– జిల్లాకు సంబంధించి విద్యుత్ శాఖ 2 వేల, డిఆర్డిఏ ఒక వెయ్య యూనిట్స్ ఏర్పాటు చేయాలి– కలెక్టర్ పి.ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** సోలార్ విద్యుత్ ఉత్పత్తి తద్వారా వినియోగదారులకు చేకూరే ప్రయోజనం వివరించి యూనిట్స్ స్థాపన కోసం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏపీ ట్రాన్స్కో క్షేత్ర స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పీ. ప్రశాంతి మాట్లాడుతూ, గ్రీన్ ఎనర్జీ ని ప్రోత్సహించే లక్ష్యంతో సోలార్ విద్యుత్ యూనిట్స్ ఏర్పాటు చేయడం పై దృష్టి సారించాలని స్పష్టం చేశారు. విద్యుత్ ఉత్పత్తి విధానంలో గ్రీన్ ఎనర్జీ ని ప్రోత్సహించే దిశగా క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు ఎక్కువ విద్యుత్ వినియోగం చేసే వినియోగదారుల జాబితా సిద్ధం చేసుకోవాలన్నారు. వాటికి అనుగుణంగా ఆయా వినియోగదారుల గృహాలను సందర్శించి అవగాహన కల్పించాలని, యూనిట్స్ స్థాపన నేపథ్యంలో మార్గదర్శకాలను సమగ్రంగా వివరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. విద్యుత్తు శాఖ క్షేత్ర స్థాయి అధికారులకు, సిబ్బందికి 2 వేల యూనిట్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ వెయ్య యూనిట్స్ ఏర్పాటు చేయాలని, ఆ మేరకు మండలాల వారీగా లక్ష్యాలను నిర్ణయించాలని ఆదేశించారు. ఎక్కువ విద్యుత్తు వినియోగం చేసే వినియోగదారుల గుర్తింపు ద్వారా సోలార్ యూనిట్స్ ఏర్పాటు సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఏపీ ఈపిడిసిఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కే. తిలక్ కుమార్, డి ఆర్ డి ఏ పిడి ఎస్ వి వి ఎస్ మూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎన్. సామ్యూల్, వై. డేవిడ్, వై. నారాయణ అప్పారావు, డి.శ్రీధర్ వర్మ, విద్యుత్ శాఖ ఇంజనీర్లు ఏ ఈ లు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన గ్యాడుయట్ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ ఏలూరు జిల్లా కలెక్టర్ విడుదల చెయ్యడం జరిగిందని జిల్లా రెవిన్యూ అధికారి టి సీతారామ మూర్తి తెలియ చేశారు. సోమవారం ఉదయం డి ఆర్వో ఛాంబర్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామ మూర్తి మాట్లాడుతూ, పూర్వపు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలకు సంబంధించి ద్వైవార్షిక గ్యాడుయట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఫెబ్రవరి 3 సోమవారం విడుదల చెయ్యడం జరిగిందని, ఫిబ్రవరి 10 వరకు నామినేషన్లు దాఖలు చేసేందుకు అవకాశం ఉందన్నారు. ఫెబ్రవరి 11 న నామినేషన్లు స్క్రూటిని, నామినేషన్లు ఉపసంహరణ కు 13 వ తేదీ వరకు అవకాశం ఉందని, తదుపరి పోటీలో పాల్గొనే అభ్యర్థులు వివరాలు వెల్లడిస్తారని పేర్కొన్నారు. ఫెబ్రవరి 27 న పోలింగ్ కు సంబంధించి ప్రస్తుత తూర్పు గోదావరి జిల్లాలో 92 పోలింగు కేంద్రాల పరిధిలో 63,441 మంది ఓటర్లు గా నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఈరోజుకి 2442 ఫారం లు ఓటరు నమోదు, మార్పులు చేర్పులు కోసం పెండింగులో ఉన్నట్లు తెలిపారు. వాటిలో ఫారం 18 కు చెందిన 260 , ఫారం 7 కి చెందిన 723 , ఫారం 8 కి సంబంధించిన 1459 పెండింగులో ఉన్నట్లు వివరించారు. జిల్లాలో 82 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఓటర్ల సంఖ్య ఆధారంగా మరో 10 ఆక్సులియరీ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 750 నుంచి 1000 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఏర్పాట్లు చేశామని సీతారామ మూర్తి తెలిపారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునే ఏర్పాట్లు చెయ్యడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అప్ వై శ్రీనివాస రావు , టీడీపీ ఎం. సత్య శివ ప్రసాద్ , పీ. సునీల్ కుమార్, వైసీపీ కె. దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కీచక అధ్యాపకునిపై పోక్సో కేసు నమోదు

**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** రాజమండ్రిలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఆంగ్ల అధ్యాపకుడు వేదాల వినయ్ వర్ధన్ ఇదే కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించి అత్యాచారం చేసిన ఘటనపై కొవ్వూరు పట్టణ పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. పట్టణానికి చెందిన బాలిక గత నెల 28న బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో తల్లి ఫిర్యాదు మేరకు అదృశ్యం కేసు నమోదు చేశారు. తిరిగి వచ్చిన బాలిక పెద్దల సాయంతో పోలీసులను ఆశ్రయించింది. ఆమె తెలిపిన వివ రాల ప్రకారం పెళ్లి చేసుకుంటానని చెప్పి అధ్యాపకుడు గత నెల 28న విజయవాడ తీసుకెళ్లి లోబర్చుకున్నాడు అని అక్కడి నుంచి అనంతపురంతో పాటు పలు ప్రాంతాల్లో తిప్పాడని చివరికి భీమవరం తీసుకొచ్చి అక్కడి నుంచి ఇంటికి పంపించినట్టు తెలిపింది. బాలిక కొవ్వూరు చేరుకుని కుటుంబ సభ్యులకు చెప్పడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివాహితుడైన అధ్యాపకులు చేసిన నిర్వాకానికి సభ్య సమాజం తలదించుకునేలా అయింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు నిందితుడిపై ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి అన్నదాన భవన నిర్మాణానికి సోమవారం మండపేటకు చెందిన మేక సత్య సాయి కాశీ వినయ్ వారి కుటుంబ సభ్యులు రూ లక్ష విరాళాన్ని అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి చరిత్ర గురించి వివరించారు.

డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు స్వామివారి చిత్రపటం అందించారు.

## సిరివాడలో పిచ్చికుక్క స్వైర విహారం

**– పలువురికి గాయాలు**

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, సిరివాడ గ్రామంలో సోమవారం ఉదయం పిచ్చికుక్క స్వైర విహారం చేసి సుమారు 10మందికి పైగా గాయాల పాలు చేసిన ఘటన చొటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో పిచ్చికుక్క పలువురిని కరిచి గాయాలపాలు చేసిందని తెలిపారు. తీవ్రంగా గాయపడిన బాధితులు పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి వెళ్ళి వైద్య చికిత్స చేయించుకుని ర్యాబిస్ వ్యాక్సిన్ ఇంజక్షన్ చేయించుకున్నారు.

ఈ సందర్భంగా గ్రామంలో విచ్చలవిడిగా కుక్కలు తిరుగుతున్నాయని, పంచాయతీ అధికారులు దృష్టి సారించాలని పలువురు కోరారు.

# బీసీ బాలుర హాస్టల్లో అన్యమత ప్రచారాలు వద్దు

**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** కొవ్వూరు పట్టణంలోని బీసీ బాలుర హాస్టల్లో అన్యమత ప్రచారం జరుగుతుందనే సోషల్ మీడియాలో హల్చల్ చేయడంతో హాస్టల్ వార్డెన్ చిరంజీవి మీడియాతో మాట్లాడారు. కొవ్వూరు పట్టణంలోని బీసీ హాస్టల్ కు సొంత భవనం లేని కారణంగా అద్దె భవనంలో హాస్టల్ నిర్వహణ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం అద్దె భవన యజమానులు క్రైస్తవ సమావేశం ఏర్పాటు చేస్తామని తెలపగా హాస్టల్లో ఎటువంటి సమావేశం ఏర్పాటు చేయొద్దని తెలిపానన్నారు. వారితో చెప్పి బయటకు వెళ్లడం జరిగిందని యజమానులు ఎటువంటి సమాచారం అందించకుండా సమావేశం నిర్వహించారని అన్నారు. ఈ వార్త తెలియడంతో హాస్టల్కు చేరుకొని సమావేశాన్ని అడ్డుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులు ఆదివారం కావడంతో ఆడుకోవడానికి క్రీడా ప్రాంగణానికి వెళ్లినట్లుగా తెలిపారు. భవన యజమాని దౌర్జన్యపు ప్రవర్తనతో ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నామన్నారు.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు

**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** చదువుల తల్లి సరస్వతి దేవి పుట్టినరోజు వసంత పంచమి పర్వ దినమని ఆ రోజున సరస్వతి దేవిని భక్తిశ్రద్ధలతో పూజించిన వారికి మంచి విద్యాబుద్ధులు కలిగి విజ్ఞానవంతులు కాగలరని వేదాలు తెలియ జేస్తున్నాయని శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ హై స్కూల్ కరస్పాండెంట్ అక్షయపాత్ర రశ్మిత అన్నారు. సోమవారం మాఘమాసం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని కొవ్వూరు పట్టణంలోని శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ హైస్కూల్ నందు విద్యార్థులచే సరస్వతీ పూజ చిన్నారులచే విద్యభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సర్దేపల్లి రాధాకృష్ణ హై స్కూల్ ఉపాధ్యా యిని, ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# జెఎన్‌టియులో ప్రారంభమైన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

**కాకినాడ, మేజర్ న్యూస్ :**జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఈసిఈ విభాగం గ్యాలరీ హాలు నందు మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (మైటీ) ప్రాయోజితంతో ఎన్ఐటి వరంగల్‌లోని ఎలక్ట్రానిక్స్ & ఐసిటి అకాడమీ మరియు జెఎన్‌టియుకె యూనివర్శిటీ సంయుక్త ఆధ్వర్యంలో 'ఆప్టిమైజ్డ్ సొల్యూషన్స్ ఫర్ ఐసి డిజైన్ విత్ హ్యాండ్స్ ఆన్ సెషన్ ఆన్ సిఎంఓఎస్ డిజైన్" అను అంశంపై వారం రోజుల పాటు నిర్వహించనున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డిపి) ది.03.02.2025 సోమవారం ఉదయం ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ.కెవి.రమణ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి. రవీంద్రనాథ్, యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్ (అకడమిక్స్) ప్రొ.జివిఎస్ ఆర్.దీక్షితులు విచ్చేశారు. ఈసిఈ విభాగాధిపతి డా.బి.లీలాకుమారి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌కు కన్వీనర్ మరియు కో-ఆర్డినేటర్‌గా వ్యవహరిస్తుండగా లీగల్ సెల్ & గవర్నమెంట్ అఫైర్స్ ఇన్‌ఛార్జి డైరెక్టర్

ప్రొ.ఎన్.బాలాజీ కో-ఆర్డినేటర్‌గాను, ఈసిఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.పి.పుష్పలతలు కో-కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ మాట్లాడుతూ అధ్యాపకులు ఏదైనా అంశాన్ని నేర్చుకుంటూ ఉంటే ఎంత కష్టతరమైన అంశమైనా సులువుగా ఉంటుందన్నారు. ఎలక్ట్రానిక్స్ & ఐసిటి అకాడమీ ద్వారా ఎన్ఐటి వరంగల్ హబ్ అకాడమీగా ఉంటూ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీస్ విభాగాలలో అభివృద్ధి చెందుతున్న రంగాలపై ఐఐటి, ఐఐఎస్‌సి, ఎన్ఐటి మరియు యూనివర్శిటీలకు చెందిన రీసోర్స్‌పర్సన్‌లతో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లు నిర్వహిస్తుందన్నారు.

వివిధ ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన అధ్యాపకులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని అభివృద్ధి చెందుతున్న సాంకేతిక అంశాలపై పట్టు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు ప్రొ.ఎంహెచ్ఎం.కృష్ణప్రసాద్, ప్రొ.కె.పద్మ ప్రియ, మాజీ ఉపకులపతులు ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు, ప్రొ.కె.పద్మ రాజు, జెఎన్‌టియుకె మరియు అనుబంధ కళాశాలల అధ్యాపకులు, రీసోర్స్‌పర్సన్‌లు, పరిశ్రమల నిపుణులు, రీసెర్చ్ స్కాలర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో 5న గిరిజన మంత్రి సంధ్యారాణి పర్యటన

రంపచోడవరం, మేజర్న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఈనెల 5వ తేదీన రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో పర్యటిం చనున్నారు. ఈనెల నాలుగో తేదీన జరగవలసిన పర్యటన కార్యక్రమం ఈనెల 5వ తేదీకి మార్పు చేయడం జరిగిందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంత్రి సంధ్యారాణి వేరే కార్యక్రమంలో పాల్గొనవలసి ఉన్న కారణంగా వాయిదా పడిందని స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు తెలిపారు. ఈనెల 5వ తేదీ (బుధవారం) ఉదయం 10:00 గంటలకు అల్లూరి జిల్లా ఇన్చార్జి, స్త్రీ, శిశు సంక్షేమ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి, జిల్లా అధ్యక్షులు జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ , రంపచోడవరం నియోజకవర్గం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు దాడి రత్నాకర్ ఎమ్మెల్సీ ఎన్నికలు నేపథ్యంలో రంపచోడవరం వస్తున్నారని పార్టీ నాయకులు తెలిపారు. రంపచోడవరంలోని ఒక ఫంక్షన్ హాలు జరిగే ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి పార్టీల మండల అధ్యక్షులు, కార్యదర్శులు, కూటమి పార్టీల సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జీలు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కూటమి పార్టీల శ్రేణులు, పార్టీ కండువాలు, జెండాలు తీసుకురాకూడదని పేర్కొన్నారు.

## ముద్రగడ పద్మనాభం ఇంటిపై దాడి హేయమైన చర్య

**- కొత్తపేట మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి**

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి, వైఎస్ఆర్ సిపి నాయకుడు ముద్రగడ పద్మనాభం ఇంటిపై దాడి హేయమైన చర్యని కొత్తపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. రావులపాలెంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ముద్రగడ ఇంటిపై జరిగిన దాడి వెనుక పక్కా కుట్ర దాగి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వైసిపి నాయకులు పై దాడులు ఎక్కువ అవుతున్నాయి అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్న పెద్దలను గౌరవించడం మన ధర్మమని, గోదావరి జిల్లాలో అందరూ గౌరవించే ముద్రగడపై ఎన్నడూ లేనివిధంగా దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. అధికార పార్టీ బలం చూసుకునే కొందరు ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారని ,ఇది మంచి సాంప్రదాయం కాదని జగ్గిరెడ్డి అన్నారు. ముద్రగడ పద్మనాభం పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

## 10వ తరగతి పరీక్షలకు 527మంది విద్యార్థులు

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** 2024-25విద్యా సంవత్సరానికి చెంది మార్చిలో 527 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు వ్రాయనున్నట్లు ఎం ఈ వో సూరయ్య రెడ్డి తెలిపారు. మండలంలోరాజవొమ్మంగి జిల్లా పరిషత్ హై స్కూల్, స్థానిక బాలుర ఆశ్రమ పాఠశాల, సింగంపల్లి, జడ్డంగి బాలికల ఆశ్రమ పాఠశాలలు పరీక్ష కేంద్రాలలో 11 ఆశ్రమ ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులు పరీక్షలు వ్రాయడం జరుగుతుందన్నారు.

## వసంత పంచమి పూజ మహోత్సవం

**కలిదిండి, మేజర్ న్యూస్:** వసంత పంచమిని పురస్కరించుకొని కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు వసంత పంచమి పూజ మహోత్సవం నాడు అక్షరాభ్యాసం నిర్వహించారు.

ఈ సందర్భంగా పదవ తరగతి పబ్లిక్ ఎగ్జామ్స్ లో హాజరవుతున్న విద్యార్థులకు మరియు కొత్తగా స్కూల్లో అడ్మిషన్ తీసుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులకు కలిపి కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు సరస్వతి పూజ నిర్వహించినారు. స్కూల్ కరస్పాండెంట్ సానా వెంకట రామారావు మీనా సరస్వతి మాట్లాడుతూ విద్యార్థులకు జ్ఞానంతో పాటు బుద్ధి యుక్తి క్రమశిక్షణ మరియు సమయపాలనతో పాటు భక్తిని కూడా పెంపొంది ంచుకోవాలన్నారు. సరస్వతి విద్య చిన్న పెద్ద తేడా లేకుండా పుస్తకాలు అమ్మవారి దగ్గర పెట్టి ఆశీర్వదించి అక్షరాభ్యాసం చేయిస్తే పిల్లలు జ్ఞాన రాశులు అవుతారన్నారు. విద్యార్థులు పుస్తకాలను పెన్నులను అక్షరాలను పూజిస్తే విద్యాబుద్ధులు లభిస్తాయని తెలిపారు.

## శ్రీ దుర్గా రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన భవనం ప్రారంభించిన జ్యోతుల నవీన్

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు జగ్గంపేట మండలం రాజపూడి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ దుర్గా రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నారు. భక్తులు అన్న ప్రసాదం స్వీకరించడానికి అనువుగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నూతన అన్నదాన భవనం నిర్మించారు. ఈ అన్నదాన భవనాన్ని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సోమవారం ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నవీన్ కు తీర్థప్రసాదాలు, శ్రీ దుర్గా రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి వారి చిత్రపటాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బూ సాల కొండబాబు మాట్లాడుతూ రాజపూడి శివాలయానికి ప్రతి సోమవారం అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తున్నారని వారికి అన్న ప్రసాదం అందిస్తున్నామని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నూతన అన్నదాన భవనం నిర్మించి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే తిరుపతి వెళ్ళడంతో నవీన్ ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, రాజపుడి సర్పంచ్ బూసాల విష్ణు, బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, బుపాలపట్నం ప్రసాద్, దేవస్థానం వైస్ చైర్మన్ పట్నాల బాల అచ్యుతరాయుడు, దేవస్థానం కమిటీ సభ్యులు కందుల శ్రీనివాసరావు, అడ్లబోయిన అప్పలరాజు (చంటి) నక్క వెంకటేశులు, బొడ్డు నాగేశ్వరరావు, బత్తుల కాటమస్వామి, పటని రాంబాబు, గజ్జల శ్రీనివాసరావు, గొర్రిపాటి భాను చందు (కార్తీక్) గ్రామ టిడిపి అధ్యక్షులు గనిశెట్టి సన్యాసిరావు, బత్తుల వెంకన్న, ముమ్మన దుర్గ, రాజపూడి హై స్కూల్ చైర్మన్ పెదగాడ శ్రీను అధిక సంఖ్యలో భక్తులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం 100%ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి

**- జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్**

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం 100%ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ ఆదేశించారు సోమవారం సాయంత్రం సామర్లకోట పట్టణంలోని గవర్నమెంట్ ఉన్నత పాఠశాల మరియు ఎస్ టి జీకే మున్సిపల్ హైస్కూలను సందర్శించడం జరిగింది. రెండు పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు మరియు అందరూ ఉపాధ్యాయులతో సమావేశమై ప్రతి సబ్జెక్టు టీచర్ నుండి ఫీడ్ బ్యాక్ తీసుకుని పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం 100% జరిగేలా పిల్లలందరినీ తీర్చిదిద్దాలని పలు సూచనలు ఇవ్వడం జరిగింది. 100 రోజుల యాక్షన్ ప్లాన్ సక్రమంగా అమలు చేయాలని ప్రతివారం సి ,డి గ్రేడు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పరిచి వారందరూ కూడా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని ఆదేశించడం జరిగింది. అలాగే ఆరు నుండి 10 తరగతులు చదివే విద్యార్థులు విద్యార్థులు తెలుగు అంశంలోనూ మరియు ఇంగ్లీష్ అంశములోని రాతనై పుణ్యాలను చదవాలని రాయాలని సూచించడం జరిగింది. మరియు గణితం సంబంధించి చతుర్విధ పరిక్రియలైన కూడిక , తీసివేత , గుణకారం మరియు భాగహారం అన్ని పరిక్రియలను సాధించేలా చూడాలని చెప్పడం చివరగా ప్రధానోపాధ్యాయులవారుతో ఈ వారాంతం చివరన మరల పాఠశాలను సందర్శిస్తానని విద్యార్థుల పురోగతి కనబడేలా విద్యార్థులు తీర్చిదిద్దాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ మండల విద్యాశాఖ అధికారులు వై శివరామకృష్ణయ్య పి పుల్లయ్య గారు మరియు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కుసుమ ప్రసూన తాండ్ర శ్యాంసుందర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీలో ఘనంగా వసంత పంచమి పూజలు

గండేపల్లి, మేజర్ న్యూస్ : సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ విద్యా ప్రాంగణంలో గల సరస్వతి దేవి నిలయం నందు ది.03-2-2025 సోమవారం "వసంత పంచమి" సరస్వతీ దేవి జన్మదినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, లక్ష్మీ రాజ్యం దంపతుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీరామ్ శర్మ,ప్రసాద్ శర్మల వేదోక్త మంత్రాల మధ్య ఉదయం 6-00 గంటలకు విఘ్నేశ్వర పూజ, 6-30గం.లకు సరస్వతి అమ్మవారికి విశేష అభిషేకములు, 9-31ని.లకు సామూహిక అక్షరాభ్యాసాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.అలాగే సాయంత్రం 6-30గం. లకు సామూహిక కుంకుమార్చన, సహస్ర పుష్పార్చన, 8-00 గం.లకు నక్షత్ర హారతి, నీరాజనం మంత్రపుష్పం ప్రసాద వితరణ కార్యక్రమాలతో ముగిసాయి. సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొని అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు లక్ష్మీరాజ్యం పలక,బలపాలు పుస్తకాలు,పెన్నులు, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆదిత్య అధినేతలు డా. నల్లమిల్లి శేషారెడ్డి, లక్ష్మీరాజ్యం దంపతులు, వైస్ చైర్మన్ డా. ఎన్. సతీష్ రెడ్డి, ఆదిత్య అధినేతల బంధువులు వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో పాటు ఆదిత్య సిబ్బంది అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు, వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకం కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసిన

## జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి వి.డి.జి మురళి

**- జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారిగా భాద్యతలు స్వీకరించన వి.డి.జి మురళి**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర సంస్థ యండి మరియు సీఈవో ఆదేశాల మేరకు తూర్పు గోదావరి జిల్లాకి బదిలీ పై వచ్చిన జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారిగా వి.డి.జి మురళి సోమవారం భాద్యతలు స్వీకరించారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారిగా నూతనంగా భాద్యతలను స్వీకరించిన వి.డి.జి మురళి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతిని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో సోమవారం మర్యాద పూర్వకం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ డిగ్రీ, పాలిటెక్నిక్స్, ఐ.టి.ఐ చదివిన వారికి నాస్కమ్ ఆధ్వర్యంలో జిల్లా లో "అర్టిఫిషల్ ఇంటిలెజెన్స్ ఏసెండ్" ప్రోగ్రాం పై ట్రైనింగ్ ఇవ్వడం జరుతుందన్నారు. ఇందులో 30 గంటలు ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ఎండ మెంటల్స్ పై మరియు 70 గంటలు ఎఐ రెడీ కోర్స్ మీద ట్రైనింగ్ ఇవ్వడం జరుతుందని తెలిపారు. ట్రైనింగ్ అనంతరం ధృవీకరణ పత్రం కూడా అందజేస్తారని తెలిపారు. ఆశక్తి ఉన్నవారు వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

మరిన్ని వివరములకు 9988853335, 8712655686, 8790118349, 8790117279 2 సంప్రదించాలని కోరారు. అభ్యర్థులు ఫిబ్రవరి 6వ తేదీ లోగా నమోదు చేసుకోవాలన్నారు.

## ఘనంగా టీడీపి నాయకులు పుక్కళ్ల రాజబాబు పుట్టినరోజు వేడుకలు

**రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ :** తెలుగుదేశం సీనియర్ నాయకులు దివంగత పుక్కళ్ల సత్తిబాబు తనయుడు పుక్కళ్ల రాజబాబు పుట్టినరోజు వేడుకలు రాజీవ్‌నగర్ కాలనీలో తెలుగుదేశం కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకలు గుబ్బళ్ల దశరథ రామయ్య,రాజీవ్‌నగర్ కాలనీ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## ఉల్లి మణికంఠ కుటుంబాన్ని పరామర్శించిన జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట తిరుమయాలపాలెం గ్రామానికి చెందిన ఉల్లి మణికంఠ స్వర్గస్తులయ్యారు అని తెలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో ఎంపీటీసీ చక్రరావు,జనపరెడ్డి భాను, జల్లూరి భాను, పిడుగు మణికంఠ, గంటా తేజ, మాదారపు వీరబాబు, శంక వీరబాబు, రాజనాల శ్రీను, సూరపురెడ్డి నరేష్ ఇతరులు ఉన్నారు.

## నేడు గోరింటలో చిన్న రామాలయం వద్ద ఏకాహం ప్రారంభం...

**- పచ్చిపాల ప్రసాదరావు**

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం గోరింట గ్రామంలో శ్రీ క్రోధి నామ సంవత్సర మాఘ శుద్ధ సప్తమి పురస్కరించుకుని ఫిబ్రవరి 4వ తేదీన వంగళవారం చినరామాలయం (శెట్టిబలిజ రామాలయం) వద్ద 11వ వార్షికోత్సవంలో భాగంగా గోరింట శెట్టిబలిజ సంక్షేమ సంఘం సభ్యులు, గ్రమ ప్రజల సౌజన్యంతో గ్రామ పురోహితులు గోవిందవర్ణుల శ్రీనివాస్ శర్మ పర్యవేక్షణలో శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం సభ్యుల ఆధ్వర్యంలో రథసప్తమి పర్వదినం పురస్కరించుకుని ఏకాహం నిర్వహించబడునని శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం అధ్యక్షులు పచ్చిపాల ప్రసాదరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ఉదయం 5 గంటలకు పుణ్య దంపతులచే పూజా కార్యక్రమంతో ప్రారంభమై తదుపరి 6 గంటల నుంచి మరుసటి రోజు (బుధవారం) ఉ దయం 6 గంటల వరకు నిర్విరామంగా ఏకాహం జరుగునని, ఈ ఏకాహంలో శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం, ఓంశక్తి భజన సమాజం, శ్రీ షిరిడి సాయి మహిళా భజన సమాజం, వడ్లమూరు శ్రీ వెంకట సాయి విఘ్నేశ్వర మహిళా భజన సమాజం, దివిలి శ్రీరాధాకృష్ణ మహిళా భజన సమాజం, గుడివాడ కేదారేశ్వర గాయత్రి మహిళా భజన సమాజంల సభ్యులు, హార్మోనిస్టులు మడుగులశ్రీనివాస్, కుంచె అచ్చారావు, డోలకిస్ట్ పోతిరెడ్డి బుజ్జి, కుంచె రాజు, పాల్గొంటారని, గ్రామంలోని మహిళా భక్తులు, గ్రామ నాయకులు, శెట్టి బలిజ యూత్ కమిటీ సభ్యులు.ప్రజలు పాల్గొననున్నారని ప్రసాదరావు తెలిపారు.

## ముద్రగడపై దాడి వైసిపి నేతల నిరసన

ఏలేశ్వరం, మేజర్న్యూస్ : వైసీపీ నేత మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం నివాసం వద్ద నిన్న జరిగిన దాడిని నిరసిస్తూ ఏలేశ్వరం నగర పంచాయతీ,ఏ లేశ్వరం మడలం పరిధి వైసీపీ నాయకులు సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వైసీపీ నేత బదిరెడ్డి గోవింద్ నివాసంవద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు నేతలు మాట్లాడుతూ ఆదివారం ముద్రగడ నివాసం వద్ద జరిగిన దాడిని ఖండించారు, ట్రాక్టర్‌తో విధ్వంసం చేసి జై జనసేన అంటూ నినాదం చేయడం పట్ల పలు అనుమానాలకు దారితీస్తుందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయలేక డైవర్షన్ రాజకీయాలు చేపడుతోదని తెలిపారు. రాష్ట్రంవ్యాప్తంగా ముద్రగడ కుటుంబానికి అభిమానులు ఉన్నారని ఇటువంటి చర్యలకు ఎవరు పాల్పడిన చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు కూటమి ప్రభుత్వము ఈ చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కారుకుల ఎవరో గుర్తించాలని ఈ సందర్భంగా మీడియా ముఖంగా ముఖంగా కోరారు ఈ కార్యక్రమంలో నగర వైసిపి అధ్యక్షులు శిడగం వెంకటేశ్వరరావు రూరల్ అధ్యక్షులు గొల్లపల్లి సురేష్ నాయకులు గొల్లపల్లి కాశి, సుంకర రాంబాబు,పైల విజయ్, వాగు బలరాం,జువ్విన వీరాజు, ఇజ్జనగిరి ప్రసాద్,అల్లం ఆదినారాయణ, మండల యస్ సి నాయకులు, రాచర్ల రమేష్, గుడుబిల్లి చక్రం, సుబ్బారావు,వాడపల్లి శ్రీను,డేగల చంద్ర మౌళి సిరిపురం రాజేష్ శిడగం రాజేష్,పలువురు వైసీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.